తాతా నిఖిల్ చౌదరికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్‌రావు..లో పలి పేజీలో




keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

గురువారం 26, జనవరి 2023 పేజీలు 08

### ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన

# పాలేరు ఎమ్మెల్యే కందాల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోదరుడు తాతా విశ్వేశ్వరరావు, నాగమణి దంపతుల కుమారుడైన తాతా నిఖిల్ మృతి చెందగా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి బుధవారం పిండిప్రోలు గ్రామంలోని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నివాసంలో కీర్తిశేషులు తాతా నిఖిల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జడ్పిటిసి వైవి ప్రసాద్, చావా వేణు, పొట్ల శీను, వీరన్న, ఆర్మీ రవి మరియు పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టాగూర్ విద్యాసంస్థలో

# జాతీయ ఓటర్ దినోత్సవం

**వైరా, కెరటం న్యూస్**




స్థానికటాగూర్ విద్యాసంస్థలోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవాలని డబ్బులకు ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించు కోవడం ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించు కోవచ్చని అన్నారు. 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 17 సార్లు లోకసభ ఎన్నికలు, 399 సార్లు శాసనసభలకు ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించి ఎన్నికల సంఘం విజయం సాధించిందని, రాబోయే కాలంలో పౌరులను చైతన్య పరచడం ద్వారా నూటికి నూరు శాతం ఓటు నమోదు చేయించుకునేటట్లు ఎన్నికల సంఘం నిరంతరం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞను చేయించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస పి ఓ లింగారావు,అధ్యాపకులు మజీద్, వేణు పాల్గొన్నారు.




### న్యాయవాద దంపతులకు మద్దతుగా

# పూలే ప్రాంగణంలో నిరసన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మంలో న్యాయవాద దంపతులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ. స్థానిక ఖమ్మం నగరం ప్రెవిలియన్ గ్రౌండ్ పూలే దంపతుల ప్రాంగణంలో బుధవారం కరపత్రం ఆవిష్కరణ. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య, కో కన్వీనర్లు పెరుగు వెంకటరమణ యాదవ్. భానోత్ బద్రు నాయక్. షేక్ అబ్దుల్ రహమాన్. లిక్కి కృష్ణారావు యదవ్. దాసరి శ్రీను. ఆర్.పి.ఐ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్గొండ జిల్లాల ఇన్చార్జ్ నగరికంటి సంజీవరావు. బి ఎస్ పి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్ర సాహూ. బిఎస్పి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు. హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ క్రాంతికర్. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక యువజన నాయకులు గుండెపోగు అఖిల్. రావుల వెంకటేశ్వర్లు. మహిళ నాయకులు. శ్రీమతి ఉపేంద్ర నాయక్. శ్రీమతి రమ్య. తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సీపీ వారియర్ బదిలీ..3లో